

వెలుగుల వేడుకకు వేళాయె..

విజయానికి ప్రతీక 'దీపావళి'

- నేడు నరక చతుర్దశి
- రేపు, ఎల్లుండి దీపావళి
- ప్రమిదలు, టపాసులు, వస్త్ర దుకాణాల వద్ద సందడి



ప్రమిదలు కొనుగోలు చేస్తున్న మహిళలు



సండే స్పెషల్

ఖమ్మంగాంధీచౌక్: ఇంటిల్లిపాదిని ఆనందడోలికల్లో ముంచెత్తే దీపావళి సందడి ప్రారంభమైంది. జాతి, కుల, మత వర్గ విభేధాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగ దీపావళి. ఇప్పటికే వరుస సెలవులు రావడంతో పండుగను సంబురంగా జరుపుకునేందుకు దూరప్రాంతాల్లో ఉండే వారు స్వస్థలాలకు చేరుకున్నారు. ఈ ఏడాది తిథులు, నక్షత్రాల ఆధారంగా నరక చతుర్దశిని 19న ఆదివారం, దీపావళి 20న సోమవారం మధ్యాహ్నం 3.42 నుంచి అమావాస్య తిథి ప్రారంభమై 21 సాయంత్రం 5 గంటలతో ముగుస్తుందని ప్రదోష కాలానికి, రాత్రి సమాయానికి అమావాస్య ఉండటంతో 20న దీపావళి జరుపుకోవాలని పండితులు చెబుతున్నారు. అదే విధంగా 20న సాయంత్రం 7 గంటల నుంచి రాత్రి 8:30 గంటల మధ్య లక్ష్మీపూజ ఆచరించటం ఉత్తమమని పండితులు పేర్కొంటున్నారు.

దీపావళి కళ..


దీపావళి అనగానే పిండివంటలు, కొత్త బట్టలు, దీపాలతో పాటు పిల్లలు, పెద్దలు టపాసులతో సంబురం చేసుకుంటారు. పిండివంటలు, కొత్తబట్టలు, దీపాలతో ఎలాంటి ఇబ్బందులు లేవు. టపాసులు మాత్రం ఆరోగ్యపరంగా ఇబ్బందులుంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో దీపావళి బాంబులు, టపాసులు వంటివి కాల్చిన, వెలిగించిన వాటి నుంచి వెలువడే పదార్థం ఆరోగ్యానికి చేటు కలిగిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

ఆఫర్లతో ఆకట్టుకుంటూ..

దీపావళి దృష్టిలో పెట్టుకొని వ్యాపార సంస్థలు, కంపెనీలు తమ ఉత్పత్తుల విక్రయాలను పెంచుకునేందుకు ఆఫర్లను ప్రకటించాయి. డిస్కౌంట్లు, క్యాష్ బ్యాక్‌లు, క్యాష్ పాయింట్లు, గిఫ్టులు, లక్కీ డ్రాలు, ఉచిత కూపన్లు, ఫైనాన్స్ సౌకర్యాలు, ఉచిత సేవలు, ప్రాసెసింగ్ ఫీజుల్లో రిబేటు, ఉచితం ఇలా ఆఫర్లను ప్రకటించి వినియోగదారులను ఆకట్టుకుంటున్నారు. ప్రధానంగా ఎలక్ట్రానిక్ వస్తువులు, వాహనాలు, వస్త్ర దుకాణాలు ఈ ఆఫర్లను అధికంగా ప్రకటించి విస్తృత ప్రచారం చేశాయి. ఈ ఆఫర్లను గుర్తించి వినియోగదారులు అవసరమైన వస్తువులను, వాహనాలను కొనుగోలుకు మొగ్గు చూపుతున్నారు.

మార్కెటంతా సందడి..

దీపావళి సందర్భంగా అన్ని రకాల మార్కెట్లు సందడిగా కనిపిస్తున్నాయి. దీపావళి పండుగ ఎంత ప్రసిద్ధో.. ప్రమిదలు కూడా అంతే ప్రసిద్ధి. ఇప్పటికే ప్రమిదల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. మార్కెట్‌లోకి వివిధ రకాల ఆకారాల్లో ప్రమిదలు అమ్మకానికి వచ్చాయి. లక్ష్మీదేవి, కొబ్బరి కాయ ఆకారంలో, వేలాడదీసే ప్రమిదలున్నాయి. దీంతో కొనుగోలుదారులు తమకు నచ్చిన ప్రమిదలను తీసుకెళ్తున్నారు. వాటితో పాటు వస్త్ర దుకాణాలు, నిత్యావసర సరుకుల దుకాణాలు, బంగారం, వెండి దుకాణాలు, వాహన కంపెనీలు తదితరాలన్నీ రద్దీగా ఉన్నాయి. ప్రధానంగా వస్త్ర దుకాణాలు కిక్కిరిసి కనిపిస్తున్నాయి.



అమ్మకానికి సిద్ధంగా ఉన్న వివిధ ఆకృతుల్లోని ప్రమిదలు

రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం

- బీసీ సంఘాల ఆధ్వర్యంలో బంద్ విజయవంతం
- మద్దతుగా రాజకీయ పార్టీల నిరసన

బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం సాగిస్తామని పలువురు బీసీ సంఘాల నాయకులు అన్నారు. బీసీలకు 42శాతం కల్పించాలని కోరుతూ శనివారం బీసీ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా పలు రాజకీయ పార్టీలు, సంఘాలు సంఘీభావం తెలిపి నిరసనలో పాల్గొన్నాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ఖమ్మంరూరల్: మండలంలో బంద్ ప్రశాంతంగా ముగిసింది. నాయకులు నంద్ర ప్రసాద్, వెంపటి సురేందర్, మిడకంటి చినవెంకటరెడ్డి, దండి రంగారావు, పుల్లయ్య, సుదర్శన్‌రెడ్డి, నాగేశ్వరరావు, నందిగామ కృష్ణ, సంగయ్య, మోహన్‌రావు, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, రామయ్య పాల్గొన్నారు.

నేలకొండపల్లి: మండల కేంద్రంతోపాటు, వివిధ గ్రామాల్లో బీసీ సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు వేర్వేర్ గా నిరసన వ్యక్తం చేశారు. నాయకులు వెన్నపూసల సీతారాములు, జెర్రిపోతుల సత్యనారాయణ, బచ్చలకూరి నాగరాజు, కడియాల నరేష్, వున్నం బ్రహ్మయ్య, సైదారెడ్డి, కమదన ప్రవీణ్, మాదాసు ఆదాం, పాగర్తి సుధాకర్, మల్లెల గోవిందరావు, హర్ష, వెంకటేశ్వరరావు, వేణు ఉన్నారు.

కూసుమంచి: మండలంలో నిర్వహించిన బంద్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం, న్యూడెమోక్రసీ, టీడీపీ, ఎమ్మార్పీఎస్ నాయకులతో పాటు పలువురు బీసీ సంఘాల నాయకులు ప్రదర్శన నిర్వహించి దుకాణాలను మూయించారు.

రఘునాథపాలెం: మండల కేంద్రమైన రఘునాథపాలెం యాపిల్ సెంటర్ వద్ద సీపీఎం, సీపీఐఎంఎల్ మాస్‌లైన్, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమం చేపట్టి నినాదాలు చేశారు. నాయకులు నవీన్ రెడ్డి, రమేష్, లక్ష్మణ్, పూర్ణ ఉన్నారు.

కామేపల్లి: మండలంలో ప్రశాంతంగా జరిగింది. అనంతరం బీసీ సంఘ నాయకులు రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ తహసీల్దార్ సుధాకర్‌కు వినతిపత్రం అందించారు.

తిరుమలాయపాలెం: మండల వ్యాప్తంగా బీజేపీ మినహా అన్ని పార్టీల నాయకులు పాల్గొని రహదారిపై బైటాయించి ఆందోళన చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్సై కూచిపూడి జగదీష్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్, నాయకులు కొప్పుల అశోక్, తిమ్మిడి హన్మంతరావు, రాజేంద్రప్రసాద్, గొర్రెపాటి రమేష్, కొమ్ము శ్రీను, ఇమామ్, స్వామి, గంటా కృష్ణ, పోలెపొంగు వెంకటేశ్వర్లు, నల్లమల్ల ప్రతాప్, సంకీర్త్‌రెడ్డి, ఇజ్రాయిల్ ఉన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

ఖమ్మం లీగల్: బీసీల రిజర్వేషన్ల సాధనకు ఖమ్మం కోర్టు ఎదుట ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం కోర్టు న్యాయవాదులు మేము సైతం బీసీల కొరకు మద్దతు తెలియజేస్తూ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని చిత్తశుద్ధితో బీసీ రిజర్వేషన్లు ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. న్యాయవాదులు చేపడుతున్న నిరసన దీక్షకు పలు పార్టీలు మద్దతు తెలిపాయి



ఖమ్మంరూరల్: వరంగల్ క్రాస్ రోడ్‌లో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు



నేలకొండపల్లి: నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న బీసీ సంఘాల నాయకులు



కూసుమంచిలో..



రఘునాథపాలెం: యాపిల్ సెంటర్‌లో..



కామేపల్లి: వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



తిరుమలాయపాలెం: అఖిలపక్షం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహిస్తున్న నాయకులు



ఖమ్మం లీగల్: మాట్లాడుతున్న బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు

ఖమ్మం నగరంలో..



ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నిరసన..



పాత బస్టాండ్ ఎదుట అఖిలపక్ష నాయకులు..



దుకాణాలు బంద్ చేయిస్తున్న సీపీఐ నాయకులు



నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు



క్షవరం చేస్తూ నాయీబ్రాహ్మణుల నిరసన..



మూసి ఉన్న పెట్రోల్‌బంక్



నిర్మానుష్యంగా మారిన పాత బస్టాండ్

క్లుప్తంగా

సమస్యలు పరిష్కరించండి



వినతిపత్రం అందజేస్తున్న స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం డిపో కమిటీ

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం ఆర్టీసీ డిపోలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం డిపో కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం డీఎం శివప్రసాద్‌కు వినతిపత్రం అందజేసింది. ఖమ్మం రీజియన్ ప్రచార కార్యదర్శి తోకల బాబు, కోశాధికారి పగిళ్లపల్లి నరసింహారావు, డిపో కార్యదర్శి గుగ్గిల రోశయ్య, సహాయ కార్యదర్శి వి.సురేష్, కోశాధికారి గడ్డం అయోధ్య, డిపో మహిళా కన్వీనర్ రామలక్ష్మి, బీఏఎన్ స్వామి, బి.నాగిరెడ్డి, కేవీ లింగయ్య, బేబి గుడిమళ్ల తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	డూడ్
వినోద	మిత్రమండలి
సాయిరాం	అరి
ఆదిత్య	కాంతార, మిరాయ్
శ్రీనివాస	తెలుసుకదా, మిరాయ్

- ఖమ్మంవ్యవసాయం

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	32	బచ్చలికూర	4
వంకాయ	40		20
బెండకాయ	36	పాలకూర	3
పచ్చిమిర్చి	46		20
కాకర	36	చుక్కకూర	3
బోడ కాకర	120		20
బీర	44	తోటకూర	4
దొండ	36		20
పొట్లకాయ	26	గోంగూర	4
చిక్కుడు	86		20
గోరుచిక్కుడు	56	మెంతికూర	3
క్యాబేజీ	30		20
క్యాలీఫ్లవర్	30	కొత్తిమీర	1
ఆలుగడ్డ	24		40
చామగడ్డ	30	పుదీన	1
క్యారెట్	76		20
బీట్‌రూట్	56	-ఖమ్మం వ్యవసాయం	

'కపాస్ కిసాన్'పై అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ సతీష్

ఖమ్మంరూరల్: సీసీఐకు పత్తి అమ్మాలంటే రైతులు కచ్చితంగా కపాస్ కిసాన్ యాప్‌లో తప్పకుండా స్లాట్ బుక్ చేసుకోవాలని కూసుమంచి ఏడీఏ సతీష్ అన్నారు. మండలంలోని బారుగూడెంలో శనివారం కపాస్ కిసాన్‌యాప్‌పై జరిగిన అవగాహనా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పంచాయతీల్లో ప్రదర్శించిన లిస్టులో రైతులు వారి పేర్లు, నంబర్లు ఉన్నాయో లేవో చూసుకుని, తప్పులుంటే వెంటనే ఏఈఓలను సంప్రదించాలన్నారు. అదేవిధంగా ఏఓ ఉమానగేష్ మాట్లాడుతూ... మండలంలోని రైతులు వ్యయసాయ యాంత్రీకరణ కోసం ఈనెల 21 నుంచి 24 వరకు మండల వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. యాంత్రీకరణ కింద మాన్యువల్ స్ప్రేయర్లు, పవర్ టిల్లర్, బ్రష్ కట్టర్లు, బ్యాటరీ స్ప్రేయర్లు, పవర్ వీడర్ సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని తెలిపారు. చిన్న, సన్నకారు, ఎస్సీ, మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ, పెద్ద రైతులకు 40 శాతం సబ్సిడీ అందుతుందన్నారు. ఆసక్తి ఉన్న రైతులు దరఖాస్తుతో పాటు, రైతులు తమ ఆధార్‌కార్డు, పట్టాదార్ పాస్‌బుక్ నకలు, పాస్‌పోర్టు సైజు రెండు ఫొటోలతో సంప్రదించాలని తెలిపారు.

బీజేపీ శ్రేణులపై దాడి గర్హనీయం



మాట్లాడుతున్న కోటేశ్వరరావు

ఖమ్మం మామిళ్లగూడెం: బీసీ రిజర్వేషన్ల కోసం చేపట్టిన బంద్‌లో భాగంగా సత్తుపల్లిలో బీజేపీ కార్యకర్తలు శాంతియుతంగా ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహిస్తుండగా, కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడడం సరికాదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి బీజేపీ పట్టణ, మండల అధ్యక్షులు, కార్యకర్తలపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తద్వారా పోలీసులు శాంతిభద్రతలను కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వరరావు, నాయకులు ప్రవీణ్‌కుమార్, జ్వాలా నర్సింహారావు, మందడపు సుబ్బారావు, ఏలూరి నాగేశ్వరరావు, నెల్లూరు బెనర్జీ, రుద్రగాని మాధవ్, బాలాజీనాయక్ ఉన్నారు.

నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం



రికార్డులను పరిశీలిస్తున్న ఏటీడీఓ రాధ

కామేపల్లి: గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యమని వైరా డివిజన్ ఏటీడీఓ రాధ అన్నారు. శనివారం టేకులతండాలోని గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రగతితో పాటు రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం నాణ్యమైన, శుభ్రమైన భోజనాన్ని అందించాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యా బోధన చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ రాములు, ఎస్‌సీఆర్‌పీ బాల, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో దీపావళి వేడుకలు



సర్వజ్ఞ పాఠశాలలో..



రెజొనెన్స్ శ్రీనగర్‌లో..

ఖమ్మం సహకారనగర్: నగరంలోని పలు ప్రైవేటు పాఠశాలల్లో శనివారం దీపావళి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల డైరెక్టర్లు విద్యార్థులకు దీపావళి పండుగ ప్రాధాన్యతను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



ఖమ్మంఅర్బన్: జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో పాండురంగాపురం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అక్టోబర్ 15, 16, 17 తేదీల్లో నిర్వహించిన పోటీల్లో పలు విభాగాల్లో విద్యార్థులు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ పతకాలను సాధించారని హెచ్‌ఎం పి.ప్రేమలత తెలిపారు. ఈ మేరకు విద్యార్థులు, క్రీడా ఉపాధ్యాయుడు నాగప్రసాద్‌లను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

22న గిరి ప్రదక్షిణ

ఖమ్మంగాంధీచౌక్: శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా ప్రతీ నెలా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఈ నెల 22 బుధవారం సాయంత్రం 5 గంటలకు నగరంలోని శ్రీ స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం(గుట్ట) చుట్టు గిరి ప్రదక్షిణ కార్యక్రమ నిర్వహణకు ఆలయ నిర్వాహకులు నిర్ణయించారు. ప్రదక్షిణ అనంతరం రాత్రి 7 గంటలకు కొండపై ఉన్న ప్రత్యేక వేదికపై పండితులు స్వాతి నక్షత్ర జ్యోతిని వెలిగిస్తారు. భక్తులు నక్షత్ర జ్యోతిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరిస్తారు. ఈ మేరకు గిరి ప్రదక్షిణ, జ్యోతి దర్శన కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్ రావు ఒక ప్రకటనలో కోరారు.

చేతిపంపు ప్రారంభం

ఖమ్మంరూరల్: మండలంలోని మంగళగూడెంలోని శ్మశానవాటికలో ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి నిధులతో ఏర్పాటు చేసిన చేతిపంపును కాంగ్రెస్ నాయకులు కె.చంద్రశేఖర్ శనివారం ప్రారంభించారు. నాయకులు వీరెల్లి ప్రసాద్, అనిల్, సత్యనారాయణ, వెంకటయ్య, శ్రీను, నర్సింహారావు ఉన్నారు.

కేఎంసీ సమాచారం..

అభివృద్ధి పనులు పరిశీలన



కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కాంట్రాక్టర్లు

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని పలు డివిజన్లలో జరుగుతున్న అభివృద్ధి పనులను కమిషనర్ అభిషేక్ అగస్త్య శనివారం ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణ పనులను పరిశీలించారు. డంపింగ్ యార్డ్‌ను సందర్శించిన కమిషనర్ యార్డ్‌లో నీరు నిల్వ ఉండకుండా కాల్వ నిర్మాణం చేపట్టాలని, డంపింగ్‌యార్డ్ ముందున్న రోడ్డు నిర్మాణాన్ని 15 రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించి మొక్కలను జాగ్రత్తగా పెంచాలన్నారు.

కమిషనర్‌ను కలిసిన కాంట్రాక్టర్లు..

కమిషనర్ అభిషేక్ అగస్త్యను మున్సిపల్ కాంట్రాక్టర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. కమిషనర్‌కు మిఠాయిలను అందజేసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్‌కు వివరించి, పెండింగ్ బిల్లుల చెల్లింపును పరిశీలించాలని కోరారు. పసుపులేటి వెంకటేశ్వర్లు, బండి సతీష్, పాలకుర్తి కృష్ణ, శ్రీహరిరాజు, కిషోర్, శ్రీధర్, తిరుమలరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కూడళ్లల్లో ట్విన్ బిన్స్ ఏర్పాటు..

నగరంలోని కూడళ్లల్లో, ప్రధాన రహదారుల వెంట ట్విన్‌బిన్స్ (రెండు చెత్తడబ్బాలు)ను కేఎంసీ అధికారులు ఏర్పాటు చేశారు. వ్యాపార ప్రాంగణాలు, విద్యా సంస్థలు, వ్యాపార సముదాయాల వద్దకు వచ్చే ప్రజలు వ్యర్థాలను రోడ్డు వెంట వేయకుండా డబ్బాల్లో వేసేలా ఈ బిన్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ట్రాన్స్‌ఫారంలో కాపర్ వైరు చోరీ

రఘునాథపాలెం: ట్రాన్స్‌ఫారంలోని కాపర్‌వైరు చోరీ అయిన ఘటన మండలంలోని వీవీపాలెంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామంలోని ట్రాన్స్‌ఫారంలో ఉన్న కాపర్‌వైరు చోరీకి గురికాగా ఖమ్మం అర్బన్ ఏఈ నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఉస్మాన్ షరీఫ్ తెలిపారు.

ర్యాష్‌డ్రైవింగ్‌పై కేసు

రఘునాథపాలెం: మండలంలో ర్యాష్ డ్రైవింగ్ చేసిన ఐదుగురు ఆటోడ్రైవర్లపై పోలీసులు శనివారం కేసులు నమోదు చేశారు. రఘునాథపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీల సందర్భంగా నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతున్న ఆటోడ్రైవర్లను గుర్తించి చర్యలు తీసుకున్నట్లు సీఐ ఉస్మాన్ షరీఫ్ తెలిపారు. వాహనదారులు రహదారి నియమాలు పాటించాలని, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు .

నీరంతా వృథా..

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని ఎన్ఎస్‌పీ క్యాంపులో గల అంబేడ్కర్ గురుకుల కళాశాల వెనుక ప్రాంతంలో కళాశాలకు నీటి సరఫరా అయ్యే పైపు లైన్లు మరమ్మతులకు గురై నీరంతా వృథాగా పోతోంది. రెండు రోజుల క్రితం కళాశాల వెనుక ఉన్న పిచ్చిమొక్కలను తొలగించి, కాల్వలను శుభ్రం చేసేందుకు కేఎంసీ అధికారులు జేసీబీతో పారిశుద్ధ్య పనులు చేయించారు. ఈ సమయంలో కళాశాలకు మిషన్ భగీరథ, మున్సిపల్ నీరు సరఫరా చేసే పైపులు పగిలిపోయాయి. పైపులు పగిలిపోయినా కేఎంసీ సిబ్బంది, అధికారులు పట్టించుకోకపోవడంతో నీరు వృథాగా పోతోంది.



పైపులు పగిలి వృథాగా పోతున్న తాగునీరు